స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 80 సంచిక : 22 15-5-2009 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-







# చిరు నిచ్చెనతో వైఎస్ పదవీసోపానం!



వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి మరొకసారి పట్టం కట్టారు రాష్ట్ర ప్రజలు. అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు తగిన బలం అందజేశారు. ప్రతిపక్షాలు ఏకమైనా, పత్రికలు ఎన్ని వ్యతిరేక వార్తలు వ్రాసినా, టివి ఛానళ్ల ఎంత గోలచేసినా రాజశేఖర్‌రెడ్డి విజయయాత్రను నిలువరించలేక పోయాయి. ఎన్నో సమస్యలు, ఎనెన్నో ప్రతిబంధకాలు, లెక్కలేనన్ని ప్రతికూలతలను అవలీలగా అధిగమించి, రాజసింహాసనం స్వంతం చేసుకొన్నాడు రాజశేఖర్‌రెడ్డి. రాజనీతితో, రాజకీయ వ్యూహరచన చమత్కృతిలో తనకు సాటిరాగలవారు ఇప్పట్లో ఎవ్వరూలేరని రుజువు చేసుకొన్నాడు. కాంగ్రెస్ పార్టీకి అత్యధికసంఖ్యలో లోక్‌సభ సభ్యులను అందజేసిన నేతగా జాతీయ స్థాయిలో కూడా ఆయన పరిస్థితి శిఖర సమానమైనది. అధిష్టానం వద్ద ఇప్పటికే ఆయన మాటకు ఎదురులేదు. ఇక నుంచి ఆయన మాటను అనుసరించి పోవడం అలవాటు చేసుకోబోతున్నది కాంగ్రెస్ అధిష్టానం. ఆ పార్టీ చరిత్రలో ఇంతకంటే గొప్పఘనత సాధించిన రాష్ట్రస్థాయి నేత మరొకరు లేరు. ఇప్పట్లో ఇక రాబోరు.

రాజశేఖర్‌రెడ్డికి దక్కిన భాగ్యానికి కారణం ఏమిటి? ఆయన అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రవేశపెట్టిన పథకాలు పాజిటివ్ ఓట్లు సృష్టించాయని ఒక వాదన. అందులో కొంత నిజం వుంది. గ్రామీణ ప్రజలు, మరీ ముఖ్యంగా రైతులు రాజశేఖర్‌రెడ్డి పట్ల అపురూపమైన కృతజ్ఞతాభావం వ్యక్తపరచిన మాట నిజం. అయితే కేవలం దాని వల్లనే ఆయన గెలిచాడని అనుకోవడం సరికాదు. రాజకీయ పరిస్థితులు కూడా ఆయనకు అనుకూలించడం వల్లనే ఇంత గొప్ప విజయం సిద్ధించింది.

ప్రజారాజ్యం పార్టీ స్థాపన ఆ అనుకూలాంశాలలో ప్రథమమైనది. నిశ్శబ్ద విప్లవం సృష్టిస్తానని, రాజకీయాలలో మార్పు తెస్తానని, సామాజిక న్యాయం సాధిస్తానని ప్రగల్భాలు పలికి పార్టీ పెట్టిన చిరంజీవి, దానికి తగిన వ్యవస్థ నిర్మాణం చేయడంలో దారుణంగా విఫలమైనాడు. తిరుపతి సభ తర్వాత మూడు నెలలపాటు ఖాళీగా ఇంట్లో కూర్చోవడం, పార్టీలో చేరుతామని వచ్చిన వారిని సవాలక్ష ప్రశ్నలతో వేధించి తరిమి వేయడం, పార్టీ మొత్తాన్ని తమ కుటుంబ గుత్త సొత్తుగా మార్చడం, అల్లు అరవింద్ వంటి విదూషకుడి చేతికి పగ్గాలు అప్పచెప్పడం, సరైన అభ్యర్థులను ఎంపిక చేసుకోలేక చతికిలపడడం నిజంగా గెలవగల సత్తా వున్నా వారిని వదలి డబ్బు సంచులున్న వారి కోసం పాకులాడడం, ఆ క్రమంలో జనంలో గబ్బు పట్టడం, ఎన్నికల నిర్వహణలో దారుణంగా విఫలం కావడం వంటి సవాలక్ష కారణాలతో ప్రజారాజ్యం ఒక ప్రహసనంగా మిగిలిపోయింది. అయితే చిరంజీవి పట్ల వున్న సినిమా మోజువల్లనో, సామాజిక న్యాయం అనే నినాదంతో రెకెత్తిన నూతన కుల సమీకరణాల వల్లనో ప్రజారాజ్యానికి సగం పైగా స్థానాలలో గణనీయంగా ఓట్లు వచ్చాయి. ఈ ముక్కోణపు పోటీలో ప్రతిపక్షమైన తెలుగుదేశం ఘోరంగా దెబ్బతిన్నది. 50కి పైగా స్థానాలలో కేవలం ప్రజారాజ్యం ఓట్ల చీలిక వల్లనే తెలుగుదేశం అభ్యర్థులు ఓడిపోయారని ఓట్ల లెక్కలు స్పష్టంగా చెప్పున్నాయి. సాంప్రదాయంగా తెలుగుదేశాన్ని అనుసరించి వెళ్లే గిరిజనుల వంటి వర్గాలు కొన్ని చిరంజీవి వైపు వలస వెళ్లడం దానికొక కారణం. మరొకప్రక్క ప్రభుత్వ వ్యతిరేక ఓట్లలో కొంతభాగాన్ని పంచుకొన్నది ప్రజారాజ్యం. ఈ రెండు కారణాల వల్ల తెలుగుదేశం నష్టపోయి, కాంగ్రెస్ పార్టీ భారీగా లాభపడింది. గెలిచిన ఎమ్మెల్యేలు, ఎమ్పీలలో అధిక సంఖ్యాకులు చాలా తక్కువ తేడాతో బయట పడడం దీనికొక సాదృశ్యం. ప్రజారాజ్యం ఒక రాజకీయ పార్టీగా రూపుదిద్దుకొని, తతిమా రెండు పార్టీలకు ధీటుగా ఎన్నిక నిర్వహించి వుంటే పరిస్థితి వేరుగా వుండేది. ఒక మాటలో చెప్పాలంటే చిరంజీవి రాజకీయ వైఫల్యాలను తన నిచ్చెన మెట్లుగా మార్చుకొని పదవీ సోపానం అధిరోహించాడు రాజశేఖర్‌రెడ్డి.

కారణం ఏదైన ప్రజలు ఆయనకు మరొక ఐదేళ్లపాటు పాలనాపగ్గాలు అప్పచెప్పారు. ఎంతో పుణ్యం చేసుకొంటే తప్ప లభించని అరుదైన ఈ భాగ్యాన్ని సద్వినియోగం చేసుకోవడం ఆయన బాధ్యత. గత ఐదేళ్లలో రాజశేఖరరెడ్డి ఎన్ని మంచి పనులు చేశాడో అన్ని పాపాలకూ వడికట్టాడు. తను, తన కుటుంబం, తన అనుచరులు, తనను అభిమానించే వారికి రాష్ట్ర సంపదనంతటినీ దోచి పెట్టాడు. వారిని అపర కుబేరులుగా మార్చాడు. ప్రజల ఖజానాను లూటీ చేయించాడు. వీటన్నిటిపైనా పత్రికలలో ఎన్ని వార్తలు వచ్చినా, విమర్శలు చెలరేగినా ప్రజలు పట్టించుకోకుండా తనకు మళ్లీ ఓటు చేశారు కాబట్టి, అదే పోకడ అనుసరించాలని తలపెడితే మాత్రం ప్రజా ద్రోహం అవుతుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వారి వారి నియోజక

తొరవ 14వ పేజీలో

## పత్రికలకు పరాభవం!

వైఎస్ ప్రభుత్వం మీద గత ఐదేళ్లుగా ముప్పేట దాడి చేసిన పత్రికలు, టివి ఛానళ్ల ఎన్నికల ఫలితాలను చూసి నోరు వెళ్లబెడుతున్నాయి. వైఎస్ అంటే అవినీతికి ప్రతిరూపమని, ఆయన ప్రభుత్వం దోపిడీకి పర్యాయపదమని ప్రజలను నమ్మించడానికి పత్రికలు చేయని ప్రయత్నం లేదు. జలయజ్ఞం, ఎస్ఇజడ్‌లు, భూపంపకాలు వంటి వాటికి సంబంధించి ఎన్ని వందల అవినీతి కథనాలు ప్రచురితమై వుంటాయో లెక్కలేదు. వాటిలో కొన్ని నిజం, కొన్ని కల్పితం, మరికొన్నింటికి అతిశయోక్తులు జత చేయడం ద్వారా ప్రజల చెవుల్లో వూదర పెట్టారు. ప్రజలు ఆ కథనాలు నమ్మలేదా లేక పాలకులుగా వుండేవారికి అవినీతికి పాల్పడే హక్కు వుందని తీర్మానించారా అన్నది అర్థం కాని విషయం. వైఎస్‌ను ఒక భూతం వలె, అవినీతి చక్రవర్తి వలె, అరాచక శక్తివలె చిత్రించినా జనం ఆయన్ను గద్దె ఎక్కించారంటే, వారు పత్రికలను తిరస్కరించినట్లు భావించాలా అన్నది ప్రశ్న. ఒకరకంగా చెప్పాలంటే పత్రికాలోకానికి ఇది తీరని పరాభవం క్రింద లెక్క ఈ పరిణామం వల్ల పత్రికల విశ్వసనీయత మరింతగా క్షీణించి పోతుంది.





నెల్లూరులోని సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జరిగిన తెలుగు పాటల పోటీ సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి విజేత బ్రహ్మయ్యకు జ్ఞాపికను బహుకరిస్తున్న రేవతి నరసింహులు నాయుడు. ప్రక్కన కార్యక్రమ నిర్వాహకుడు డి.రాధాకృష్ణ తదితరులు.



నెల్లూరుకు విచ్చేసిన కంచి స్వామి జయేంద్ర సరస్వతి.

# గూడూరులో అంతా కల్తీ!

గూడూరులో కల్తీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. ప్రతి వస్తువు, తినుబండారాలు, కూల్‌డ్రింక్‌లు అన్ని కల్తీయే. కాదేది కల్తీకి అనర్హం అన్నట్లుగా వ్యాపారులు ప్రతిదానిలోనూ కల్తీ చేసి అమ్మి ఆదాయం గడిస్తుండడంతో ప్రజలు, వినియోగదారులు అల్లాడిపోతున్నారు. హోటళ్లలో అయితే నాణ్యత అటకెక్కిందనే చెప్పాలి. డివిజన్ కేంద్రం కావడంతో గూడూరుకు అధికసంఖ్యలో నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. దీనిని అవకాశంగా చేసుకొని హోటళ్లు, కూల్‌డ్రింక్‌షాపుల యాజమాన్యం దోపిడీ చేస్తున్నారు. నాసిరకం

## అడ్డుకునే దెవరు?

ఆహార పదార్థాలను వండి పెడుతూ అందినంత దోచుకొంటున్న హోటళ్ల యజమానులపై చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు అవినీతి సొమ్ముకు కక్కుర్తిపడి వ్యాపారులు విదిలించే డబ్బుకు దాసోహమంటూ తమ బాధ్యతలను గాలికి వదిలేయడంతో వ్యాపారులది ఇష్టారాజ్యం అయ్యింది. రంగునీళ్లు కలిపిన నీటినే కూల్‌డ్రింక్‌లుగా విక్రయిస్తుండడంతో పలువురు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నా అటు ఫుడ్ ఇన్స్‌పెక్టర్లుగాని, శానిటరీ ఇన్స్‌పెక్టర్లుగాని ఏమీ పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో వుండడంతో గూడూరులో కల్తీ రాజ్యమేలుతోంది.

## ఆత్మకూరులో అందని రేషన్

ఆత్మకూరులో రేషన్‌షాపులకు నిర్ణీత సమయంలో బియ్యం, పప్పు, కిరోసిన్ అందకపోవడంతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఆత్మకూరు, అనంతసాగరం, ఎఎస్‌పేట మండలాలలో రేషన్ షాపులకు నెల నెలా అందాల్సిన సరుకులు అందడం లేదు. ఎఎస్‌పేట, కామిరెడ్డిపాడు, గౌరవరం, సంజీవనగర్, మంగుపల్లి, చిలకలమర్రి, గుడిగంట, బొమ్మవరం, అగ్రహారం తదితర ప్రాంతాలలోని రేషన్ షాపులకు ఇటీవల కాలంలో సరుకులు అందకపోవడంతో కార్డు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం అందజేసే రెండు రూపాయల బియ్యం, కిరోసిన్, తదితర వస్తువులు అధిక ధరలకు బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. రేషన్‌షాపు డీలర్లు డిడికట్టినా సరుకు పంపక పోవడంతో సక్రమంగా డిడిలు కట్టినవారు, కట్టనివారిని ఒకే గాటిన కడుతుండడంతో రేషన్‌షాపుల నిర్వాహకులతోపాటు ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా పౌర సరఫరాల శాఖ అధికారులు చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తుంది.

# పేరుకపోయిన విద్యుత్ బకాయిలు!

ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు మండలాలలో కోట్లాది రూపాయల కరెంటు బకాయిలు పేరుకుపోయి వున్నాయి. ఆక్వాసాగు ఉధృతంగా సాగుతున్న దశలో కరెంటు చార్జీలు సక్రమంగా కట్టిన రైతులు ఆ తర్వాత బకాయి పడ్డారు. ఈ బకాయిల వసూళ్లు విద్యుత్‌శాఖకు తలనొప్పిగా పరిణమించింది. ఆక్వాసాగులకు ఎదురుదెబ్బ తగలడంతో అప్పటివరకు విద్యుత్ కనెక్షన్ తీసుకొని వున్నవాళ్లు ఒక్కసారిగా అన్నీ వదలివేయడంతో వారి దగ్గరకు వెళ్లి బకాయిలు వసూలు చేసుకోవడం ఎట్లాగో తెలియక అధికారులు తలలుపట్టుకొంటున్నారు. కృష్ణా, తెలంగాణా ప్రాంతాల నుంచి పలువురు నెల్లూరు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పలు చోట్ల ఆక్వా సాగు చేపట్టారు. ఇందుకూరుపేట, తోటపల్లి

## వసూలయ్యేదెలా?

గూడూరు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో విస్తృతంగా రొయ్యలపెంపకం చేశారు. ఆ కాలంలో వివిధ పేర్లు, అడ్రస్సులతో కరెంటు కనెక్షన్ తీసుకొన్న వీరు తర్వాత కాలంలో నష్టాలు రావడంతో ఆక్వాను వదలిపెట్టారు. ఈ పరిస్థితులలో 4కోట్ల రూపాయల మేర విద్యుత్ బకాయిలు పడ్డారు. వీరి నుంచి ఆయా అడ్రసుల ప్రకారం బకాయిలు వసూలు చేసుకోవడం అధికారులకు తలకుమించిన భారం అవుతున్నది. గతంలో ఇచ్చిన అడ్రసులలో ఆ పేరు గలవారు ఉండక పోవడం, మరో ప్రాంతాలలో వుండడం తదితర కారణాల వలన బకాయిలు వసూళ్ల కష్టంగా మారింది. ఎలాగోలా కోటి రూపాయలు రాబట్టుకొన్న విద్యుత్ శాఖకు మరో మూడు కోట్ల రూపాయలు వసూళ్లు మాత్రం భారంగా మారాయి.



కేంద్రంలోనూ. రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని నెల్లూరు బారాషాహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు.


## శ్రద్ధాంజలి



శ్రీమతి పూడి ప్రసన్న
w/o పూడి విజయకుమార్, గూడూరు.

మరణం 8/5/09

తన మంచితనంతో, చిరునవ్వుతో, ఆప్యాయతానురాగాలతో, మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి చిన్న వయస్సులోనే తిరిగిరాని లోకాలకెళ్లిపోయిన శ్రీమతి పూడి ప్రసన్న ఆత్మకు శాంతిని కలుగచేయమని భగంవతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో నివాళులర్పిస్తున్నాము.

పూడి వెంకటరమణరావు - స్వర్ణ
ముని రాజశేఖర్ - దీపిక, వైష్ణవి
USA USA USA

ఉత్తర క్రియలు: తేది 20/5/09 బుధవారం గూడూరులోని మా స్వగృహమునందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.


# మళ్లీ బెల్టుషాపుల జోరు!

జిల్లాలో బెల్టుషాపుల ఏర్పాటు తిరిగి ఊపందుకొంది. ఎన్నికల కమిషన్ పుణ్యాన ఎన్నికలలో కన్పించకుండా వుండిన మద్యం బెల్టు షాపుల్లో తిరిగి విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తూ లాభాలు గడిస్తున్నారు. ఏప్రెల్ నెలలో బెల్టుషాపులు మూసివేయడం మూలంగా ఆదాయాలు తగ్గడంతో లైసెన్సుదారులు తిరిగి వీటిని తెరిపిస్తున్నారు. బాటిల్‌పై వున్న ధర కన్నా అదనంగా 15 రూపాయలు పెంచి అమ్ముతున్నారు. దీనిపై ప్రశ్నిస్తే సిండికేటు నిర్ణయం తీసుకొన్నదని దబాయిస్తుండడంతో మద్యపాన ప్రియులు కిక్కురుమనకుండా వారు అడిగినంత ధర చెల్లిస్తున్నారు. ఎన్నికల కమిషనర్ ఐవి సుబ్బారావును చూసి భయపడి కొద్ది రోజులు బెల్టు షాపులను మూయించి వేసిన ఎక్సైజ్‌శాఖ తిరిగి మద్యం వ్యాపారుల నుంచి తమకు అందే ముడుపులకు

## చూసీచూడనట్లున్న ఎక్సైజ్ శాఖ

తలొగ్గి వాటి నిర్వహణకు చూసీ చూడనట్లు అనుమతి ఇచ్చిందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తిరిగి బెల్టు షాపులపై కొరడా ఝళిపించకపోతే ఆకతాయిల ఆగడాలు శృతిమించి ఎండా కాలంలో మరింతగా గొడవలు జరుగుతాయని ప్రజలు భయందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

## శిథిలావస్థలో వాటర్‌ట్యాంకు

తోటపల్లి గూడూరు మండలం పాపిరెడ్డిపాళెంలో గల వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకొని వుంది. గతంలో దీనిని ఏర్పాటుచేసినా పెరిగిన జనాభా, అవసరాల దృష్ట్యా క్రొత్తగా మరో ట్యాంకును నిర్మించారు. జనావాసాల నడుమ ఏర్పాటు చేసి వుండే వాటర్ ట్యాంకు

తరువాయి 14వ పేజీలో



# కిటకిటలాడుతున్న రైళ్లు!

వేసవి సెలవుల్లో ప్రయాణీకుల సంఖ్య అధికంగా వుంటున్నా వాటికి తగినట్లు రైళ్లను నడపడంలో రైల్వేశాఖ విఫలమౌతున్నదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రయాణీకుల రద్దీని తట్టుకొనేందుకు వేసవిలో ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ఆశాఖ ప్రకటించినా

**అదనపు బోగీలు లేక జనం పాట్లు!**

అవి ఏవిధంగానూ ప్రయాణీకులకు ఉపయోగపడడం లేదు. రైళ్లను పెంచినా బోగీలను పెంచకపోవడంతో సమస్య మొదటికొస్తున్నది. ఏ రైలు చూసినా జనంతో కిటకిటలాడుతుంది. గూడూరు జంక్షన్ కావడంతో ఈ ప్రాంతంలో ప్రయాణీకుల రద్దీ అధికంగా వుంది. తిరుపతి, చెన్నై, హైదరాబాద్, విజయవాడకు వెళ్లే రైళ్లలో ప్రయాణీకులు వేలాడుతూ పోతున్నారంటే బోగీలు చాలక ప్రయాణీకులు ఎంత అవస్థలుపడుతున్నారో అర్థమవుతుంది. పెళ్లిళ్లకు, విహార యాత్రలకు వెళ్లేవాళ్లు, విద్యార్థులతో వచ్చిపోయే రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇంతగా ప్రయాణీకుల రద్దీ వున్నా రైల్వే శాఖ దానికి తగినట్లు రైళ్లలో అదనపు బోగీలను ఏర్పాటు చేయడంలో శ్రద్ధ చూపకపోవడంతో వేసవికి ఎన్ని ప్రత్యేక రైళ్లు వేసినా ఉపయోగపడడం లేదు. ఇప్పటికైనా రైల్వే అధికారులు తగిన చర్యలు చేపట్టి బోగీల సంఖ్యను పెంచాలని ప్రయాణీకులు కోరుకొంటున్నారు.

# ఓటుకు నోటు తీసుకొన్న అయ్యోర్లు!

బ్రతకలేనివాడు బడి పంతులు అనేది నానుడి. ఇది నేటి పరిస్థితులలో బ్రతక నేర్చినవాడు బడి పంతులు అయింది. ఇప్పటికే బడికి ఎగనామం పెట్టి సొంత పనులు చక్కబెట్టుకొంటూ, వ్యాపారాలు, చిట్‌ఫండ్స్, ఎల్ఐసి ఏజంట్లుగా ద్విపాత్రాభినయ చేస్తున్న అయ్యోర్లు ఎన్నికలలోనూ తమ రూటే సపరేటు అన్పించుకొంటున్నారు. ఎన్నికల విధులలో వున్నవారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది ప్రభుత్వం. ఈ విధులకు అధికసంఖ్యలో ఉపాధ్యా

**బ్రతక నేర్చినవాడే బడిపంతులు**

యులు హాజరు కావడంతో వీరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం మిగతా ఉద్యోగుల కంటే ఎక్కువ మందికి ఏర్పడింది. ఎన్నికలు ఖరీదైన నేటి రోజుల్లో సాధారణ ఓటర్లకు ఒక్కో ఓటుకు రెండు వందల నుంచి ఐదు వందల రూపాయలు ఇచ్చిన ఆయా పార్టీల అభ్యర్థులు ఇప్పుడు తమ దృష్టిని పోస్టల్ బ్యాలెట్‌పై సారించడంతో వీటికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీనిని అసరా చేసుకొని టీచర్లు పోస్టల్ బ్యాలెట్‌కు రేటు పెట్టారు. ఒక్క ఓటుకు రెండు వేల రూపాయలు తీసుకొంటే మరికొందరు అయ్యోర్లు దళారులుగా మారి ఆయా పార్టీల అభ్యర్థుల దగ్గరకు వెళ్లి మీకే ఓటు వేయిస్తానని చెప్పి అందినకాడికి దండేస్తున్నారు. భావితరాలకు మార్గదర్శకులైన ఉపాధ్యాయులు ఓట్లకు నోట్లు దండుకొని పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చేలా ప్రవర్తిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది.



రాజశేఖర్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని యాగం చేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

# కావలిలో విగ్రహాల దొంగల ముఠా!

**కనిపెట్టలేని పోలీసు**

కావలిలో ఇటీవల కాలంలో విగ్రహాల చోరీలకు పాల్పడే ముఠా సంచరిస్తున్నట్లు సమాచారం. పెద్ద మాఫియా ముఠా విగ్రహాల చోరీలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నదనే ప్రచారం వుంది. బోగోలు మండలం కొండ బిట్రగుంట, గౌరవరం, తిప్ప, అక్కరాజువారికండ్రిగ ప్రాంతాలలో గుప్త నిధుల కోసం త్రవ్వకాలు జరుపుతున్నారు. మరోవైపు ఆలయాలలోని పంచలోహ విగ్రహాలను దొంగిలించుకపోతున్నారు. ఇటీవల గౌరవరం గ్రామంలోని మహాలక్ష్మమ్మ విగ్రహానికి వుండే వెండి కనుబొమ్మలను తస్కరించారు. ఈ విగ్రహాల దొంగతనాలు, ప్రత్యేకంగా దేవతల కనుబొమ్మలు వుండే పురాతన ఆలయాల్లో దొంగతనం జరుగుతుండడం వెనుక పెద్ద ముఠా హస్తం వుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గుప్త నిధుల త్రవ్వకాలు, విగ్రహాల చోరీలో ఆరితేరిన వారు ఒక ముఠాగా ఏర్పడి, కావలిలో స్థావరమేర్పరచుకొని చుట్టుప్రక్కల ప్రాంతాలలో త్రవ్వకాలు, దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ప్రజలు అనుమానిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు దొంగతనం జరిగిన ఆలయాలలో అనుమానితులను పట్టుకోవడంలోగాని, గుప్త నిధుల త్రవ్వకాలకు పాల్పడుతున్న వారిని కనిపెట్టడంలోగాని విఫలం కావడంతో అడ్డు ఆపు లేకుండా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్న విమర్శలు వినవస్తున్నాయి.

## అక్రమ లేఅవుట్లు

జిల్లాలో పలు ప్రభుత్వ ప్రైవేట్ స్థలాల్లో అక్రమ లేఅవుట్లు వేసి ఇళ్ల ప్లాట్లు అమ్ముకొంటున్నా అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సంగం మండల కేంద్రంలోనూ ఇలాంటి అక్రమ లేఅవుట్లు వేసి అమ్మకాలు సాగిస్తున్నారు. పంచాయితీ అనుమతి తీసుకొని ప్లాట్లు వేయాల్సివుండగా అలాంటి నిబంధనలు ఏమీ పాటించకుండా తక్కువ ధరకు వ్యవసాయ భూములను కొని ప్రభుత్వం నుంచి, ఆయా శాఖల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా లేఅవుట్లు వేసి పాట్లు అమ్మివేస్తున్నారు. ముంబాయి రోడ్డు పైనే అక్రమ లేఅవుట్లు వేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులను అడ్డుకొనేవారే లేకుండా పోయారు. చెరువులు, వ్యవసాయ భూములు, ప్రైవేట్ స్థలాలు కొని ప్రజలు మోసపోతున్నా ఏ అధికారీ అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోకపోవడంతో ఇవి అడ్డు ఆపు లేకుండా సాగుతున్నాయి.

## వెలవెల పోతున్న కావలి రైతుబజారు!

కావలిలో ఏర్పాటుచేసిన రైతుబజారు వ్యాపారులు లేక వెలవెల బోతోంది. మొత్తం 61 షాపులు వుండే ఈ రైతుబజారులో 14 షాపులలో మాత్రమే వ్యాపారాలు జరుగుతున్నాయి.

తరువాయి 14వ పేజీలో




కీ॥శే॥ చిట్టమూరు దశరథరామిరెడ్డి గారు
Ex.ప్రధాన కార్యదర్శి, జిల్లా V.A.O's అసోసియేషన్
కొండుపాలెం గ్రామం, మనుబోలు మండలం.

## తృతీయ వర్ధంతి

మంచికి మారుపేరుగా నిలచి
అందరికీ ఆప్యాయతానురాగాలు పంచిపెట్టిన మంచి మనిషి

**నేత్రదాత**

**కీ॥శే॥ చిట్టమూరు దశరథరామిరెడ్డి గారు**

Ex.ప్రధాన కార్యదర్శి, జిల్లా V.A.O's అసోసియేషన్

పరమపదించి 19.05.2009 తేది నాటికి మూడు సంవత్సరములు నిండుతాయి. ఈ సందర్భంగా ఆ పుణ్యమూర్తిని స్మరించుకొంటూ వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

అశ్రునయనాలతో...
భార్య: **చిట్టమూరు సరసమ్మ**
మరియు
**కుటుంబ సభ్యులు**

ఫోన్: 0861 - 2329848, సెల్: 98858 70125

## వరుణ్‌కు నేహా హెచ్చరిక!



చిరుత చిత్రంలో హీరోయిన్ నేహా శర్మ హీరో రామ్‌చరణ్ తేజతో దగ్గరగా మసిలిందని రకరకాల ఆరోపణలు వచ్చాయి. అప్పుడప్పుడు హైదరాబాద్ వస్తుండే నేహాకు తెలుగులో అవకాశాలు రాలేదు. అయితే ఇటీవల నేహాను జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ సంస్థ తమ చిత్రం కోసం ఎంపిక చేసింది. తమిళంలో 'పొల్లాదవన్' పేరుతో హిట్ కొట్టిన చిత్రాన్ని తెలుగులో కుర్రాడు పేరుతో రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో కొత్త బంగారులోకం ఫేమ్ వరుణ్ సందేశ్ హీరో. వరుణ్, నేహాతో క్లోజ్ అవ్వాలని షూటింగ్‌లో పిచ్చి పిచ్చి వేషాలు వేయ సాగాడట. దీనికి తోడు తాను పుట్టి పెరిగింది అమెరికాలోనని ఫోజివ్వబోయేసరికి నేహా ఇండియాలో వున్నానన్న స్పృహతో ప్రవర్తించకపోతే అమెరికాలో వెళ్లిపడతావని సున్నితంగా హెచ్చరించిందట.

## ఎన్టీఆర్ అంటే అనుష్కకు ఇష్టమట!

తెలుగు హీరోయిన్లలో పొడగరియైన అనుష్కను అరుంధతి చిత్రం అగ్రస్థాయికి తీసుకెళ్లింది. ఇప్పటికే పలువురు హీరోల సరసన నటించిన ఆమె ఇటీవల జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించాలన్న కోరికను వ్యక్తం చేసింది. జూనియర్ ఎన్టీఆర్ సరసన ఆమెకు ఛాన్సులు రాకపోవడానికి



కారణం అనుష్క పొడుగు కాళ్లే. అయితే ఎన్టీఆర్, బాబాయ్ బాలకృష్ణ గతంలో మరో పొడుగాళ్ల హీరోయిన్ సిమ్రాన్‌తో పలు చిత్రాల్లో నటించి హిట్ జోడిగా పేరు తెచ్చుకొన్నారు. ఎన్టీఆర్, అనుష్క కాంబినేషన్ అదే తీరులో విజయవంతం అవుతుందంటున్నారు. కాని వీరితో సినిమా తీసే నిర్మాత ఇంకా ముందుకు రాలేదు.

## స్నేహాను దగ్గరకు తీస్తున్న శింబు



తమిళ పరిశ్రమలో కుటుంబ పరమైన పాత్రలు చేయాలంటే గతంలో దేవయాని, జ్యోతిక చేసేవారు. దేవయాని సీరియల్స్‌కు వెళ్లడం, జ్యోతికకు పెళ్లయిపోవడంతో స్నేహ ఆ పాత్రల్లో తన కంటూ ఒక గుర్తింపు తెచ్చుకొన్నది. గ్లామర్ పాత్రలు చేయాలని స్నేహకు వున్నా ఆమెకు అన్నీ ఫ్యామిలీ పాత్రలే వస్తున్నాయి. ఇటీవల శింబుతో నటించే అవకాశం స్నేహకు వచ్చింది. అయితే శింబుకు స్నేహ బాగా నచ్చిందో... లేక స్నేహకు శింబు బాగా నచ్చాడో తెలియదు కాని ఒకరినొకరు విడిచి వుండలేకపోతున్నారట. షూటింగ్ వున్నా లేకపోయినా చెన్నైలోని ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌లో వీరిద్దరూ ప్రతి సాయంత్రాలు కలుస్తున్నారు. శింబు మనస్తత్వం తెలిసినవాళ్లు స్నేహను జాగ్రత్తగా వుండమంటున్నారు. కాని స్నేహ ఇవేమీ పట్టించుకోవడం లేదు.

## ప్రభుదేవాతో నయనతార



గత కొంతకాలంగా ఒంటరిగా జీవిస్తున్న నయనతార ప్రస్తుతం సంతోషంగా కనపడుతుంది. ప్రముఖ నటుడు, దర్శకుడు అయిన ప్రభుదేవాతో సహవాసం ఆమెకు కాస్త ఊరట కలిగిస్తోంది. కొన్నాళ్ల క్రితం తమిళనటుడు శింబుతో విడిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే శింబు ఎన్నోసార్లు ఆమెను బ్రతిమలాడినా బెదిరించినా ఆమె అతనికి లొంగలేదు. పైగా అటు తమిళ, తెలుగు, మళయాళ చిత్రాల్లో మునుపటికంటే బాగా నటించి ప్రశంసలు అందుకొంది. శింబుతో ఆమె ప్రేమను పీడకలగా భావించి ఇప్పుడు తాజాగా ప్రభుదేవాతో ప్రేమలో మునిగి తేలుతుంది. వీరివురూ చెన్నైలో పలు కార్యక్రమాలలో కలసి కనపడుతున్నారు.

## ఈ అందం ఆకర్షించేనా?



బాలీవుడ్‌లో హిట్లు లేకపోయినప్పటికీ అక్కడ శ్రియ హాట్ ప్రాపర్టీ అవడానికి ఆమె వస్త్రాలంకరణే కారణమనొచ్చు. కేవలం వెండితెర మీదే కాకుండా ఎటువంటి పబ్లిక్ ఫంక్షన్స్‌కు వెళ్లినా శ్రియ పొట్టి గౌనుల్లో, లో నెక్‌టాప్స్‌లో పరువాలను కెమెరా ముందు పరిచేది. దీంతో ఫొటోగ్రాఫర్లలంతా ఆమె చుట్టూ తిరుగుతుండేవారు. ఇదే మంత్రాన్ని ప్రస్తుతం దక్షిణాదిలోనూ ప్రయోగిస్తుంది శ్రియ. అందుకే 'పిస్తా' సినిమాలో హాట్‌హాట్ డ్రస్సుల్లో ప్రేక్షకుల మతి పోగొడుతుందీ సుందరి. చూడాలి ఈ అందాల ప్రదర్శనను ప్రేక్షకులు ఆదరిస్తారో... లేదో?




## పవర్ లేని 'కిక్'!

అల్లూరు రహీం

రవితేజ నటించిన అమ్మా - నాన్న - ఓ తమిళ అమ్మాయి, ఇడియట్, కృష్ణ, నేనింతే చిత్రాలకు తాజాగా ఆర్.ఆర్.మూవీ మేకర్స్ పతాకం తయారైన 'కిక్' చిత్రానికి పెద్ద వ్యత్యాసం లేదు. పై చిత్రాల ఛాయల్లోనే హీరో రవితేజ పాత్రను దర్శకుడు సురేంద్రరెడ్డి ఈ చిత్రంలోనూ మలిచారు. ఇడియట్, కృష్ణ చిత్రాల తరహాలోనే బ్రహ్మానందం, ఆలీల కాంబినేషన్‌లో పెట్టిన హాస్య సన్నివేశాలు అపహాస్యం పాలయ్యాయి. దర్శకుడు ఇంతటితో ఊరుకోలేదు. హీరోయిన్ ఇలియానాను మరీ పొట్టి దుస్తులతో చూపాడు. అదీ చాలదని ఆమె చేత పరమ గలీజు బూతు మాటలు పలికించాడు. మరీ శృతిమించిన ఈ బూతులను సెన్సార్ అధికారులు చెవుల్లో ఏం పెట్టుకొని విన్నారో అర్థమే కాదు. గతంలో మహేష్‌బాబు హీరోగా 'అతిథి' చిత్రాన్ని తీసిన దర్శకుడు సురేంద్రరెడ్డి చిత్ర ప్రారంభంలోని ఐదారురీళ్లు బాగానే తీశాడు. ఆ తర్వాత ఏం తీయాలో, ఎలా తీయాలో తికమకపడి నానా చెత్తతో రీళ్లు చుట్టేశాడు. కామెడీలో భాగంగా ఆయన మరీ హద్దులు దాటిన సన్నివేశాలు సృష్టించారు. దీనివల్ల కుటుంబ సమేతంగా ఈ చిత్రానికి వెళ్లిన ప్రేక్షకులు కొన్నిసార్లు తలదించుకోక తప్పదు. బూతు మాత్రమే డబ్బులు తెచ్చిపెట్టే సాధనమని సురేంద్రరెడ్డి వంటి దర్శకులు సైతం భ్రమపడడం విచారకరం. బొమ్మరిల్లు చిత్రంలో హృదయాన్ని తాకే మాటలు వ్రాసిన అబ్బూరి రవి, 'కిక్'లో పరమచెత్త మాటల రచయితగా ఖ్యాతిపొందాడు. ఈ చిత్రానికి సంగీతం కూర్చిన థమన్.ఎన్ బాణీల్లో కాస్త కొత్తదనం వుంది. అటు చూడొద్దన్నానా, పోపో పొమ్మంటావా బాణీలతో సాగే పాటలు వినాలనిపిస్తాయి. సుప్రసిద్ధ కెమెరామెన్ రసూల్ ఎల్లోర్ పాటలను అందమైన లొకేషన్లలో చిత్రీకరించాడు. అదే విధంగా చిత్రకథ నడిచే మలేషియా దేశ అందాలను చూడాలనిపించేలా తెరకెక్కించాడు. నలుగురు నృత్య దర్శకులున్నా ఆకట్టుకొనేలా నృత్యరీతులు లేవు. జయప్రకాష్‌రెడ్డి, బ్రహ్మానందం కొడుకుగా నటించే బాల నటుని కాంబినేషన్‌లో నడిచే సన్నివేశాలు ఓ మోస్తరు నవ్వుతెప్పిస్తాయి. కథకుడు వక్కంతం వంశీ, రవితేజ వివిధ చిత్రాల్లోని సన్నివేశాలనంతా కూర్చి ఇచ్చిన కథకు దర్శకుడు సరైన ట్రీట్‌మెంట్ చేయకపోవడం వల్ల 'కిక్' చిత్రం ప్రేక్షకులకు పిచ్చి పట్టిస్తుందని చెప్పితీరాలి.

చిత్రకథలోనికి వెళ్తే బాగా చదువుకొని వుండే కళ్యాణ్ (రవితేజ) కాస్త టింగరి. తాను చేసే ప్రతిపనిలోనూ 'కిక్' కావాలని కోరుకొంటుంటాడు. దీనిలోభాగంగా నానా కంగాళీ పనులు చేస్తుంటాడు. 'కిక్' లేదని ఎన్నో వుద్యోగాలు వదిలేస్తాడు. ఒకడే కొడుకు కావడంతో కళ్యాణ్ తల్లితండ్రులు సాయాజి షిండే, ప్రభ కూడా అతడ్ని ప్రోత్సహిస్తుంటారు. నైనా (ఇలియానా) చెల్లెలు మొదట కళ్యాణ్‌ను ప్రేమిస్తుంది. ఒకసారి అతనితో మాట్లాడి రమ్మని అక్కను రాయబారం పంపుతుంది. నైనాకు కూడా 'కిక్' వున్న మగాడంటే ఇష్టం. దీంతో కళ్యాణ్, నైనా కాస్త దగ్గరవుతుంటారు. కాని ఐలవ్‌యూ చెప్పుకోను వారికి బేషజం అడ్డొస్తుంది. ఇద్దరూ ఒక మాట మీద రెట్టించుకొని విడిపోతారు. దీంతో నైనా తన బంధువులున్న మలేషియాకు మనసు ప్రశాంతత కోసం వెళ్తుంది. ఇంతలో రాష్ట్రంలో సంచలన దొంగతనాలు జరుగుతాయి. వీటిని విచారిస్తుండే ప్రత్యేక పోలీసు అధికారి కళ్యాణ్ కృష్ణ (శ్యాం) నిందితుడు వదలిన చిన్న క్లూ ఆధారంగా విచారణకు మలేషియాకు బయలుదేరుతాడు. అక్కడ నైనాకు, కళ్యాణ్‌కృష్ణకు పెళ్లిచూపులు ఏర్పాటవుతాయి. నైనా అతనికి తన ప్రేమ కథను చెబుతుంది. కళ్యాణ్‌కృష్ణ తనను దొంగతనాలతో ముప్పుతిప్పలు పెట్టిన దొంగోడి గూర్చి చెబుతాడు. వీరిద్దరిని మతి చెడగొట్టేలా చేసినవ్యక్తి హీరో కళ్యాణ్‌నే. ప్రాణప్రాయస్థితిలో వుండే చిన్నపిల్లల ప్రాణరక్షణకు తాను దొంగలా మారినట్లు కళ్యాణ్ చిత్రంలో నడిచే మరో ఉపకథ చెబుతాడు. దేశంలోని పిల్లలందరికీ వైద్యం చేయించను మలేషియా బ్యాంకుల్లో మనదేశ రాజకీయ నాయకులు దాచుకోను తెచ్చిన 500 కోట్లు పట్టుకెళ్లి పోతాడు. మన డ్రీమ్ కాకుండా ప్రక్కనోళ్ల డ్రీమ్ తీరిస్తేనే 'కిక్' అని నొక్కి చెప్పే కళ్యాణ్ చివరికి అతని ప్రేయసి నైనా ఇష్టపడే పోలీసు అధికారిగా విధుల్లో చేరి చివరన ప్రేక్షకులకు 'కిక్' ఇవ్వడంతో చిత్రకథ ముగుస్తుంది.

హీరో రవితేజ ప్రతి చిత్రంలోనూ ఒకేతరహా పాత్రలు, నటన కొనసాగిస్తున్నాడు. ఇది ఆయన కెరీర్‌ను దెబ్బకొట్టడం ఖాయం. ఇలియానా పొట్టి దుస్తులతోపాటు కొన్ని సన్నివేశాలలో కష్టపడి నటించక తప్పలేదు. తొలి పరిచయమైనా తమిళ నటుడు శ్యాం పరవాలేదనిపించాడు. హల్వారాజ్ పాత్రలో బ్రహ్మానందం అసభ్యతను పంచాడు. సాయాజిషిండే పాత్ర మలచిన తీరు బాగుంది. నళిని పాత్రను దర్శకుడు అర్థాంతరంగా ఖూనీ చేశాడు. 'కిక్' చిత్రానికి యువకులు మినహా మరే వర్గం ప్రేక్షకులు వెళ్లినా ఇబ్బందులు తప్పవు.

# సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే జాదూగర్ ఆనంద్!

**నెల్లూరులోని కస్తూరిబా కళాక్షేత్రంలో ఇంద్రజాల ప్రదర్శన చేస్తున్న ఆనంద్ తన కనికట్టులో భాగంగా ఏనుగును వేదికపైకి రప్పించడం. క్షణాల్లో స్టాచ్యూ ఆఫ్ లిబర్టీని మాయం చేసి ప్రేక్షకులను విస్మయపరుస్తున్నాడు.**

గాలిలో నిలబడడం, ఏనుగును క్షణాల్లో సృష్టించడం, గిరగిర తిరిగే ఫ్యానులో నుంచి ఎలాంటి ప్రమాదం లేకుండా బయటపడడం ఇవన్నీ చూసే వారు సంభ్రమాశ్చర్యాలకు లోనవుతారు. ఇలాంటి అబ్బురాలు చూడాలంటే జాదూ గడించారు. 2004లో మొదటిసారిగా సింహపురికి విచ్చేసిన జాదూగర్ ఆనంద్ తిరిగి 5 సంవత్సరాల అనంతరం నెల్లూరు ప్రజలను తన మాయాజాలంతో మంత్ర ముగ్ధులను చేసేందుకు రెండోసారి నగ రానికి విచ్చేశాడు. చెప్పుకోవలసింది శూన్యంలో నుంచి ఏనుగును సృష్టించడం, అమెరికాలో వుండే స్టాచ్యూ ఆఫ్ లిబర్టీగా పేరు గడించిన విగ్రహాన్ని మాయం చేయడం. కళ్ళ ముందు భారీ ఏనుగును క్షణాల్లో నిలిపే ఆనంద్, అంత స్పీడుగా లిబర్టీ కాకుండా సురక్షితంగా బయటకు రావ డం, ప్రేక్షకులను అబ్బురపరుస్తున్నాయి. పెట్టెలో నుంచి మనిషిని మాయం చేయడం, 24 తాళాలువేసిన ప్రత్యేక పంజరంలో పెట్టినా దానిలోంచి చిటి కెలో బయటకు రావడం ఆనంద్ చేస్తున్న

### ప్రాచీన కళ

ఇంద్రజాల ప్రదర్శన అనేది ప్రాచీన కళ అని, అలాంటి కళలను ఆదరించడం, వాటిని ప్రదర్శించే కళా కారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరు



వేదికపై ఏనుగు ప్రత్యక్షమయ్యేలా చేసిన జాదూగర్ ఆనంద్.



తిరుగుతున్న ఫ్యాన్‌లో నుంచి బయటకు వస్తున్న జాదూగర్ ఆనంద్.

గర్ ఆనంద్ చేస్తున్న ఇంద్రజాల ప్రదర్శ నను తిలకించాల్సిందే. జాతీయ ఇంద్ర జాలికుల సంఘం అధ్యక్షుడైన ఆనంద్ చిన్ననాటి నుంచే దీనిపై మక్కువ పెంచు కొని ఈ విద్యలో మంచి పట్టు సాధించి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రదర్శనలు ఇచ్చి గొప్ప ఇంద్రజాలికునిగా పేరు

### అడుగడుగునా సంభ్రమాశ్చర్యాలు

ఆనంద్ చేస్తున్న ఇంద్రజాల ప్రద ర్శనలో చేస్తున్న అంశాలు ఒకదాన్ని మించి మరొకటి అచ్చెరువొందేలా చేస్తు న్నాయి. ప్రధానంగా ఈ ప్రదర్శనలో విగ్రహాన్ని అక్కడ నుంచి కన్పించకుండా చేయడం ఆయన నైపుణ్యానికి నిద ర్శనం. గాలిలో నుంచి పక్షులను సృష్టిం చడం, వాటిని వల విసిరి పట్టుకోవడం, మనిషిని సెకన్ల వ్యవధిలో చింపాంజీగా మార్చడం, గిర్రున తిరిగే ఫ్యాను రెక్కల మధ్యలో నుంచి చిన్న గాయం కూడా విన్యాసాలలో కొన్ని. గాలిలో యువతిని ఎలాంటి సహాయం లేకుండా నిలబెట్ట డం, తాడును మ్యూజిక్‌కు అనుగుణంగా పాములాగా డ్యాన్సు చేయించడం, రం పంతో మనిషి శరీరాన్ని కోయడం ఆహూ తులను ఆనంద పారవశ్యంలో ముం చెత్తుతున్న అంశాలు. చేయాలని జిల్లా కలెక్టర్ రాంగోపాల్ తెలిపారు. ఈ ప్రదర్శనకు ముఖ్యఅతి థిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆనంద్ చేస్తున్న కృషిని కొనియాడారు. ఆనంద్ కుమారుడు సైతం కళ్ళకు గం తలు కట్టు కొని నగరంలో బైక్ నడిపి తండ్రికి తగ్గ తనయుడన్పించుకొన్నాడు.



# కన్నుల పండుగగా లక్ష్మీనృశింహస్వామి బ్రహ్మోత్సవాలు!

పెంచలకోన లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మే 6వ తేది నుంచి 9వ తేది వరకు నాలుగు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలతో కోన పులకించి

**పెంచలకోనలో వెలసిన లక్ష్మీనృశింహస్వామి బ్రహ్మోత్సవాలు 6తేది నుంచి 9తేది వరకు అంగరంగ వైభవంగా జరిగాయి.**

పోయింది. భక్తజన సందోహం నడుమ పెంచలకోన కళకళలాడింది. రాపూరు మండలం పెంచలకోన పుణ్యక్షేత్రానికి ఎంతో చారిత్రక నేపథ్యం వుంది. స్వయంభువుగా వెలసిన లక్ష్మీనృసింహ స్వామి క్షేత్రం ఆ తర్వాత పెంచలకోనగా ప్రసిద్ధి చెందింది. వెలుగొండ అడవుల్లో కండ్లేరు ప్రక్కన లక్ష్మీనృసింహస్వామి తిరుగాడుతూ అక్కడి చెంచు తెగకు చెందిన లక్ష్మీదేవిని వివాహమాడి అక్కడే కొలువైనట్లు పురాణ కథనం. ఆదిలక్ష్మీ నృసింహస్వామి ఆలయంతోపాటు ఆంజ నేయుని ఆలయం పెంచలకోనలో వుంది. పెంచలకోనకు వెళ్ళి స్వామి దర్శ నం చేసుకొన్నట్లయితే కోరిన కోర్కెలు తీరి, కష్టాలు తొలగి సుఖసంతోషాలు కల్గుతాయని భక్తుల నమ్మకం.

పెనుశిల నృసింహస్వామి కొండె కాసులవానిగానూ పేరు గడించారని ప్రతీతి. అటవీ క్షేత్రమైన పెంచలకోనలో ఎక్కువగా తేళ్లు సంచరిస్తుంటాయని,

తొరువ 14వ పేజీలో

# ఐపిఎస్‌కు ఎంపికైన నెల్లూరు పోలీసుబిడ్డ!

**మధ్యతరగతి కుటుంబీకుడైన ఎస్‌ఐ ఖాదర్‌బాషా కుమారుడు ఇంతియాజ్‌ఖాన్ ఎటువంటి కోచింగ్ తీసుకోకుండా ఐపిఎస్‌కు ఎంపికయ్యి బాగా చదివితే సివిల్ సర్వీస్‌కు ఎంపిక కావడం కష్టం కాదని నిరూపించాడు.**

చిన్ననాటి నుంచి పోలీసు యూని ఫాం మీద ఏర్పడిన గౌరవం పోలీస్ ఆఫీసర్ కావాలన్న లక్ష్యాన్ని ఏర్పరచింది. తండ్రి ఎస్‌ఐ కావడం, నిత్యం పోలీసు కుటుంబాల మధ్య గడపడంతో ఆ కోరిక మనసులో బలంగా నాటుక పోయింది. ఉన్నత చదువులతోపాటు ఐపిఎస్ అధికారి కావాలన్న లక్ష్యం రోజురోజుకు ధృడమైంది. మధ్యలో తండ్రి ఆకస్మిక మరణం కొంత మానసిక వేదన కల్గించినా అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని అప్పుడే తండ్రికి ఆత్మ శాంతి చేకూరుతుందని భావించి పట్టు దలతో కష్టపడి చదివి సివిల్స్‌లో 353వ ర్యాంకు సాధించడం ద్వారా తనకల నిజం చేసుకొన్నాడు నెల్లూరు యువ కుడు పఠాన్ ఇంతియాజ్ ఖాన్.

### సామాన్యుడికి న్యాయం చేయాలి

బ్రహ్మానందపురంలో నివసించే మధ్యతరగతి కుటుంబంలో చివరి సం తానం ఇంతియాజ్. తండ్రి ఖాదర్‌బాషా కానిస్టేబుల్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఎస్‌ఐగా విధులు నిర్వహించేవాడు. తల్లి మస్తాన్‌బీ గృహిణి. ఐదుగురు సంతానంలో చిన్నవాడైనా ఇంతియాజ్ చిన్ననాటి నుంచే అన్నివిషయాలలో చురుకుగా వుండేవాడు. అమోఘమైన తెలివితేటలతో తరగతిలో ప్రథమునిగా నిలిచే ఇంతియాజ్‌కు తండ్రి వేసుకొనే ఖాకీ యూనిఫాం మీద చిన్నప్పుడే తెలి యని గౌరవం, భక్తి ఏర్పరచుకొన్నాడు. తల్లిదండ్రులతో పోలీస్ అధికారినవుతా నని చెప్పంటే వారు ఎంతగానో సంతో షించేవారు. కుమారుడిలో దాగిన తెలివి తేటలకు, ఆశయానికి ఊతమిచ్చేలా అన్నింటా వెన్నుదన్నుగా నిలుస్తూ తగిన ప్రోత్సాహం లభించడంతో వెనుదిరిగి చూడాల్సిన అవసరం రాలేదు. ఏ పరీక్ష వ్రాసినా, ఏ పోటీ పరీక్షకు హాజరైనా ర్యాంకులపంటే. ఎల్‌కెజి నుంచి మూలా పేటలోగల లిటిల్‌ఏంజెల్స్ స్కూలులో విద్యనభ్యసించిన ఇంతియాజ్ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 498 మార్కులు సాధించాడు. ఇంటర్మీడియట్ సి.వి. రామన్ కళాశాలలో చదివి 917 మార్కులు పొందాడు. ఎంసెట్ వ్రాసి విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశా లలో ఇఇఇలో ఇంజనీరింగ్ చదివాడు. అక్కడ నుంచి ఎంటెక్ చేయాలన్న



తనకు మార్గదర్శి అయిన తల్లితో కలసి ఇంతియాజ్‌ఖాన్.

తొరువ 14వ పేజీలో

